ఆంధ్రప్రభ - వివిధవ్యాసానుబంధం

తోలుబొమ్మలు - ఒకనాటి సినిమా

శ్రీమతి
జి. మాణిక్యాంబ

త్రిబింగ దేశంలో, అంటే ఆంధ్రులు నివసించే తెలంగాణములోనే. రాయలసీమలోనూ కొన్ని వందల సంవత్సరాలు అన్ని వర్గాల ప్రజలచేతా ఆదరింపబడుతూ, గౌరవింపబడుతూ, ప్రజాభిమానస్వంతమైనదీ, రాష్ట్రీయ ప్రాంతాలకేకాక, ఖండాంతరాలకు కూడా ప్రసిద్ధారంపొంది, తెలుగువారి ప్రాచీన కళాఖండాలలో మొట్టమొదటిదిగా పేరుపొందినట్టిగా నేర్పొంది ఉన్నది తోలుబొమ్మల ప్రదర్శనమే!

తెలుగువారి ప్రాచీన కళా నైపుణ్యాన్ని ఆర్మేనియా నుంచి జావా, బోర్నియో మొదలగు దేశాంతర ద్వీపాల వరకూ నెదజల్లి, తెలుగు వారి లక్ష్మీ పీఠాజనా అందింపజేసింది, రూపులేని రిద్దింది. తోలుబొమ్మల ప్రదర్శనలే!

కాలం గడిగిన తరిగిపోతూంది—నిన్నటి విషయం నేడు వినబడదు—కనబడదు—నేటి విషయం రేపటికి సాటి! కాలప్రవాహంలో అనేక మార్పులు—నిజయాలు జరిగిపోతున్నాయి—కాలానికి హద్దులు గీస్తున్నాడు మానవుడు.

కాలానికి కళ్ళెం వేసి స్వర్గానికి నిచ్చెన వేసే మానవుని కళ నిజమైంది. ఎక్కడి మానవుడు—ఎక్కడి చంద్రలోకం ! భూమినుంచి రోదసీ ఓడల ద్వారాలను తెరచుకొని చంద్రునితోపాటు భూమిని చుడుతూన్న బాలచంద్రుని సవాలు—మానవుడు ప్రకృతిమీద విజయం సాధించాడని కూడి వరుస్తూంది! ఇక మానవుడు సాధించలేని దేమిటి ? ఏముంది !

రాయికి నుక్కులు చెక్కుకొని క్రూర జంతువుల బారినుంచి, దాడి నుంచి ఆత్మ సంరక్షణ చేసుకొన్న ఆది మానవుని నుంచి—చక్రం తిప్పే కాలంలో జగతిని, జనతిని భస్మీపటలం చేసేయగల ఆటం, హైడ్రోజన్, కోబాల్ట్ బాంబులు కనిపెట్టిన మానవుని నిజ్ఞానం ఎంత పుంగ మించిందో వూహించలేము. ఆటంబు పాతగిలాయి—రాకెట్లు సిద్ధమయాయి.

ఇవన్నీ ఏమిటి ? చంద్రలోకంలో మానవుడు నివసించడానికి అప్పుడే సిద్ధం అవుతున్నాడంటే విజ్ఞాన రంగంలో అదొక విజయం— మహా విజయం !!

అంతటి విజయోత్సవ పురోగమనంలో మానవుడు ఎన్నో విజ్ఞానవిజయాలను సాధిస్తున్నాడు—వైజ్ఞానిక పరిశోధనలు కొనసాగిస్తున్నాడు !

ఇంతటి మార్పులు కాలగమనంలో సంభవిస్తున్నా—కాల ప్రవాహంలో అనేక ప్రాచీన కళలు, ఆదరణ, పోషణ అనేది లేక క్రమ మరుగై పోయినా, ఎంత పెత్లెకూ, ఎన్నానికీ సమీపాలు అందుబాటులో వుండి ఎంతో ఆనందాన్ని అందిస్తున్నా తెలుగువారి ప్రాచీన కళా ఖండ మనదగిన ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలను మాత్రం ఈ సినిమాలు మరిపించలేక పోయాయి. అదీ కాదు—గ్రామసీమల తెలుగు వాకిట ఈ ప్రాచీన కళాలక్ష్మి నేటికీ ఎంతో ముచ్చటగా ఆనందాన్ని అందిస్తూంది !

ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలు మొట్టమొదట మహారాష్ట్ర దేశంలో అని చెపుతారు! కాని, ఈ కళకు మహారాష్ట్ర దేశంలో ఆదరణ పోషణ లేకపోవడంతో నైజాలేనేమో, అక్కడి జాన్నం కూడు తినలేక నైజాలేనేమో తెలుగు దేశానికి ఈ మరాఠీ తోలుబొమ్మల ప్రదర్శకులు పాట్టా చేరి పట్టుకొని వచ్చేశారు. తెలుగు నదీజలాల తియ్యదనమూ, తెలుగు భూముల పరి బియ్యపు కమ్మదనమూ రుచిమరిగి యిక్కడనే స్థిర నివాసం ఏర్పరచుకొన్నారని చెప్పారు.

ఉత్తమ నాయిక (దాదాపు నూరేళ్ళనాటి తోలుబొమ్మ)

అదీకాక, వీరు మహారాష్ట్ర దేశంనుంచి తెలుగు దేశానికి వచ్చి రవడానికి రెండు బలమయిన కారణాలు కనిపిస్తున్నాయి.

1. కవనాటికి తెలుగు దేశంలో ఈ తోలుబొమ్మల ప్రదర్శకులు మాట్లాడే భాష మరాఠీ!

2. వీరి పేర్లు ఎక్కువగా మహారాష్ట్ర సరిహద్దులలోని నానా అయిన రామప్ప, వెంకప్ప అని పిలువబడుతూండడం !!

వీరి పేరులు—అంటే ఈ తోలుబొమ్మల ప్రదర్శకుల పేరున—ఒక గ్రామము కూడా వ్యవహారంలో వుంది—బళ్ళారిజిల్లాలో బొమ్మలాటపల్లి వీరి మొట్టమొదటి నివాసం !

వీరి పూర్వులు మహారాష్ట్ర సంప్రదాయకులు—ఆంధ్రులను—అరవలకూ సోదరులుగా ఎలా పాత్తు వుందో— అంతకంటే ఎక్కువగా మహారాష్ట్రులకూ అరతరాలుగా—కట్టులో బొట్టుతో, నిత్యజీవిత వ్యవహారంలో సత్యవచనపైన సంబంధం అనుకూలంగా వస్తూంది.

ఇప్పటికీ కన్నడం, మహారాష్ట్రం ఎల్లాడే తెలుగువారు బళ్ళారిలో లేకపోలేదు. పీరందరూ తెలుగువారుగానే చెల్లుబడి! ఆ శాఖకు చెందినవారే, ఈ తోలుబొమ్మవారు.

వీరిని మహారాష్ట్ర దేశంలో బొందిలీ క్షత్రియు లంటారు.

వీరు చక్కటి స్ఫురద్రూపులు. చక్కటి రూపురేఖా ఎలాసాలు, తరతరాలుగా పుట్టడంతోనే వచ్చే కంఠధ్వని వీరి ప్రత్యేక లక్షణాలు.

''అచట పుట్టిన చిగురు కొమ్మైన జేస''

అన్నట్లు వీరి యింట పుట్టే ప్రతి కుర్రవాడూ పంచ పాలగాడే ! ఉల్లియ మల్లియగానె, కాకికోకిల పుట్టునే అని—పాటగా పుట్టక ఇంకెవరు పుడ్తారు ?

వీరికి పుస్తు అస్తి అల్లా ఈ తోలుబొమ్మలే ! అవే వారి జీవితం; అదే వారి సర్వస్వం !!

మనం భూములనూ, డబ్బునూ పంచుకున్నట్లుగానే వీరు వారి తోలుబొమ్మలను వాటాలుగా పంచుకుంటారు. అలా వాటాలో వచ్చిన బొమ్మలను పెద్దల సంపాదనగా—మహా ప్రసాదంగా—గౌరవంగా చూసుకుని, దానికి నిత్య పూజిస్తారు.

వీరు యిచ్చే ప్రదర్శనాలలో ఎక్కువగా రంగనాథ రామాయణగాథనే ఎక్కువగా ప్రదర్శిస్తూంటారు.

తోలుబొమ్మలు తయారు చేసే విధం

తోలుబొమ్మలను తయారుచేయుటకు చాలా ఓపిక, నిపుణం వుండాలి—మానవాకృతులను ఆచరణలోకి జూపించాలి—అందుకు తగిన ఆర్టిస్టిల్ కెపాసిటీ కలిగి వుండాలి.

ఈ తోలుబొమ్మలను రెండు రకాల చర్మాలతో తయారు చేస్తారు. రెండు రకాల చర్మాలను వుపయోగించడంలో ఒక ప్రత్యేకత వుంది.

(1) జింక చర్మం:—ఈ చర్మాన్ని దేవతా విగ్రహాలు తయారు చేయటానికే వుపయోగిస్తారు. ఇలా దేవతా విగ్రహాలకు జింక చర్మాన్ని వుపయోగించడంలో వీరి భావం ఎవ్రతమయిన దేవతా స్వరూపంపైన వుండే ఇంకా భావంలోనే!

(2) మేక చర్మం :—ఈ చర్మాన్ని రాక్షస బొమ్మలకు వుపయోగిస్తారు. ఈ విషయంలో జింక చర్మాన్ని వుపయోగించకుండా అంతకంటే, ఎక్కువ నీచమ కలిగిన మేక చర్మాన్ని వుపయోగించడంలో వీరి భావం—రాక్షసత్వంపైన వీరి కున్న అసహ్యమే !!

వీరు—ఈ తోలుబొమ్మల ప్రదర్శనలు మహారాష్ట్ర దేశం వదలి తెలుగు భూమిన అడుగిడాలో ఆషాఢమునుంచి—కొబ్బరిమొగ్గన్ని జ్యోతి నిండ నిండ వెలగ పొగింది రిగిన తోలుబొమ్మల కళలు పక్కాని ప్రదారం, హోగా, ఆదరణ లభించింది.

తరిగి తోలుబొమ్మల కళ తెలుగువారు మహారాష్ట్ర మొగ్గలా, ఆరు పూవులా తోలిగి కనిపిస్తూ లాడుతూ నిలచింది.

ఇటువంటి వాతావరణంలో ఈ బొమ్మల ప్రదర్శనాన్ని చూసిన కొంతమంది గోదావరీ తీర వాసులు—(సత్తనాలవారని వినికిడి) తాము కూడా తోలుబొమ్మల ప్రదర్శనాలు యిచ్చి ధనం—కీర్తి ఎత్తిన్లలు సంపాదించవలెనని తలంపుతో—వారు కూడా— కొంత గ్రూపు క్రింద తయారయి—తోలుబొమ్మల ప్రదర్శనా లివ్వడం మొదలు పెట్టారు.

అలా పోటీలు, ప్రదర్శనాలు మొదలుపెట్టిన గోదావరీ వాసులను గురించి చిన్న కథ ఒకటి విని పోతుంది.

అది ఏమిటంటే—''తోలుబొమ్మలకు రెండే రెండు రకాల చర్మాలు—జింక, మేక చర్మాలు, వుపయోగించడం ఆచారంగా వస్తూంది. ఎద్దు చర్మం ఏనాడూ తోలుబొమ్మల తయారీకి నిషిద్ధం.

ఎద్దు చర్మం తోలుబొమ్మల తయారీకి ఎందుకు నిషిద్ధమయ్యా అంటే—ఎద్దు చర్మం వాటి చెప్పులకు వాడుతారు గనుక. అటువంటి చెప్పుల చర్మం దేవతా బొమ్మలుగా చేసి పూజించినా—చెప్పులకు పూజించినట్లే నని తోలుబొమ్మల ప్రదర్శకుల పూర్వీకుల అభిప్రాయం; నాడుమొదలు నమ్మకం.

అందుకే తరతరాలనుంచీ ఈ రంగంలో ఎద్దు చర్మం నిషిద్ధం

కాని, గోదావరీ తీరవాసు లయిన చిత్తనాలవారు—ఖరీదుగా వుండే జింక చర్మం గాని, మేక చర్మం గాని వుపయోగించ కుండా చౌకగా దొరుకుతుందనే ప్రత్యేకంతోనే, తెలియనో—ఎలాగైతే ఎద్దు చర్మాన్ని వాడారనీ—ఆచారంగా వస్తూన్న కట్టుబాటుకు వ్యతిరేకంగా నడుచుకొని—మహాపరాధం చేయుట మూలంగా వారు ఈ కళలో విజయం సాధించలేక, గణుతి కెక్కలేక—ఆదరణ అందుకోలేక—చివరకు ఈ ప్రదర్శనాలు తమకు అచ్చిరాలేదని తలచి విరమించుకొన్నారనీ చెబుతారు.

తెలుగువారు ఎందరో తెలుగు దేశం వదిలి ఖండాంతరాలకు వలస పోయారు. అలా వలస పోయిన తెలుగువారు జావా, బోర్నియో మొదలగు దేశాంతర ద్వీపాలలో స్థిరనివాసం ఏర్పరచుకొని అక్కడ కూడా వారి ప్రాచీన కళ అయిన ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలను యిచ్చారు మొదలు పెట్టారు. తెలుగువారి కళ దేశాంతర ద్వీపాన కూడా చక్కటి ప్రచారం కొనసాగించారు!

అప్పటికే తెలుగువారున్న ఎంతో సేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని వుంది ఈ తోలుబొమ్మల కళ!

నేటికీ మన ఆంధ్రదేశంలో లాగానే దేశాంతర ద్వీపాలయిన జావా, బోర్నియో మొదలయిన ప్రదేశాలలో ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలు అమలులో వున్నాయి!

అమలులో వుండడమే కాదు—అక్కడి ప్రజలలో రాను రాను ''ఈ తోలుబొమ్మల కళ తమ వారిత్రక కళే'' అనే భావం కలుగజేశాయి—ఈ ప్రదర్శనాలు !

ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలు ఎప్పుడూ గ్రామాలలో జరుగుతూంటాయి—గ్రామవాసులు వీటిని చక్కటి ఆదరణ చూపుతుంటారు.

ఈ ప్రదర్శనాలు ఎప్పుడూ—గ్రామాలలో చిన్న చిన్న దేవాలయాల ఎద్దగాని, సందిరాల ఎద్దగాని, పెద్ద పెద్ద వృక్షాల సందర్భాలలోగాని ప్రదర్శిస్తూ వుంటారు.

ఈ ప్రదర్శనాలకు వేలకొలది జనం—పాల్గొంటున్నప్పుడు భేదాలు లేకుండా ఎవరి, మూసి అనంతిస్తూ వుంటారు. అనందిస్తుంటే కాదు—ఆ కథా గమనంలో ఎన్నో పాత్రలలో తీసుకొని పోతారు—వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటారు కూడాను.

కష్టాలతో కూడిన ఘట్టములు చూస్తున్నప్పుడు కనులనుండి నీరు పెట్టుకొని, దౌర్జన్య పర్వంతో కూడిన ఘట్టాలు చూచునప్పుడు మండిపడుతూ, హాస్య సంభాషణలతో జాట్టు పోలిగాడు, బంగారక్క, తెరకెక్కినప్పుడు మహా సంతం పొందుతూ--ఆయా ఘట్టాలలో—పాత్రలలో కలిసిపోతారు ప్రేక్షకులు! అందులో లోనూ పండితులు మొదలుకొని పామరుని వరకు—ఆట అంతయునూ ఎరకు చూస్తూ మురిసిపోవడం ఒక ప్రత్యేక విశేషం.

అటువంటి కళా సమన్వితమయిన ఈ తోలుబొమ్మల తయారీలోనే గొప్ప కళా నైపుణ్యం, చిత్ర నైపుణ్యం మనకు కనిపిస్తుంది.

సినిమాలలో లాగా ఏ సాంకేతిక పరిజ్ఞానమూ అవసరం లేకుండా, ఏ కృత్రిమ దృశ్యాల కల్పనా కనబడకుండా వుండే కళగా కనుపించేది ఈ కళ ఒక్కటే.

ఈ ప్రదర్శకులు తమతోలుబొమ్మల ప్రదర్శనాలలో వాలాంకరకాలయిన చారిత్ర కథలు చూపిస్తారు—కాని ఎక్కువగా—ప్రధానంగా ప్రదర్శించేది రంగనాథ రామాయణ గాథే !

ప్రదర్శనం జరిపే పద్ధతి

కథ నడుపడానికీ, కథలోని వివరం చెప్పడానికీ తెరలోపలనే ఒకరు వుంటారు. ఆ వ్యక్తి చాలా చురుకైన వాడుగా వుంటాడు.

అతను కథను అనేక తరహాలలో—ఎద్దతులలో గేయాలుగాను, పద్యాలలోను, వచనంలోను నడుపుకుపోతూ వుంటాడు. ఇలా కథను నడిపించే వ్యక్తిలో మనకు కనుపించే గొప్పదనమల్లా—పాత్రలను బట్టి, గొంతును మార్చుతూ మాట్లాడడంలోనే !

రావణాసురుని దౌర్జన్య పర్వాల వర్ణన విని—మండిపడకుండా వుండడం ఆ సమయంలో చాలా కష్టం. అలాగే సీతాదేవి అశోకవృక్షం క్రింద రాక్షసుల బాధల నమభవిస్తూ దుఃఖిస్తూ వుండడం వర్ణన చెబుతున్నప్పుడు ఎంతటి కటికి రాతి గుండె మానవుడైనా ఆ సమయంలో కన్నీరు కార్చకుండా వుండలేడు—దీనిని బట్టే ఈ ప్రదర్శన ఎంతటి ఉన్నతస్థాయిలో నడుపబడుతుందో ఊహించుకొనవచ్చును.

ఈ తోలుబొమ్మల ప్రదర్శనం సువారు రాత్రి 10 గంటలు మొదలుకొని తెల్లవారాల్లా కొనసాగుతుంది.

ఇంతసేపు ప్రదర్శనను చూసి నిలుగు చెందకుండా మధ్య మధ్యన—బంగారక్క, జుట్టుపోలిగాడు వచ్చి తమ సహజ సిద్ధమయిన హాస్యాలతోనే సంభాషిస్తూ ప్రేక్షకులను నిద్రపోనివ్వకుండా—ఏ సు గు చెందనివ్వకు—గిలిగింతలు పెడ్తారు.

ఈ ప్రదర్శనాలలో ముఖ్య విశేషం ఏమిటంటే—వంతపాటవారు సాధారణంగా ఆడవారే వుంటారు.

వారు పాడే రాగాలలో—ముఖ్యంగా—ముఖారి రాగం వాడబడుతూ వుంటుంది కథనడిపే సంధాన కర్త మాత్రం ఆందరిలోకీ కొంచం నాక్కొద్దిగా కలిగినవాడై వుంటాడు. మధ్య మధ్యన అవసరం మొదలగు వాటినుంచి శ్లోకాలు కూడా వల్లిస్తూంటాడు.

తోలుబొమ్మలు ఆడే ప్రధాన వ్యక్తికి ఇద్దరు ముగ్గురు భార్యలు కూడా వుండడం కద్దు. అలా ఇటూ భార్యాత్వం అంత దోషంలోకే తీసుకోరు వారు.

ఏమిటయ్యా—యిలా యిద్దరు ముగ్గురు భార్యలను కట్టుకోవడంవల్ల లాభం ? అని మనకు అనుమానం కలగడం సహజం ! దీనివలన ఒక్క లాభం లేకపోలేదు.

ప్రదర్శనకు అవసరమైన తోడు వ్యక్తులను రాగాలాపనకు, వంతపాడాలియానికి, భృతి చేసేందుకు—ఎవరినైనా తెచ్చుకోవలసి వుంటుంది. వారందరికీ పరాయివారయితే జీతం యిచ్చితీరాలి—అలా ఒక్కరొక్కరికీ జీతం యివ్వడమంటూ వస్తే ప్రదర్శనకు యింత ఏం మిగులుతుంది.

అందుకు జీతభత్యాలు యిచ్చ నవసరం లేకుండా అన్ని పనులు జరిగిపోయేటట్లు ఇద్దరు, ముగ్గురు భార్యలను కట్టుకుంటారు. ఒక ఆడగొంతు ఉంది! ఇవన్నీ ఎప్పటి కబుర్లు! ఏదో ఆటలో చిన్న గాయం తగిలి రక్తం వస్తే ఎంత భయపడిపోయింది అమ్మ...నా కోసం ఎంత తాపత్రయ పడింది. అదే ఆమెను గురించిన ఆఖరి జ్ఞాపకం...తర్వాత, ఆమె మనకు దర్శనంకుండా పోయింది.

అమ్మ తర్వాత, ఈ జీవితంలో ఎంత రెండవ ప్రవేశించారా!

కవులు, రాజులు, కాంతామణులు, యుద్ధ వీరులు, రాజ్యాంగ, నీతులు, ప్రేమలను కూడ బలియిచ్చే నేటి గాంధ్రు ఎందరో వచ్చి వెళ్ళారు ఈ జీవితంలోకి. ఒక్కొక్కరూ క్షణకాలమో - కొన్ని వత్సరాలో ఈ జీవిత ప్రాంగణంలో మసలి, చక్కా వెళ్ళారు. ఎంత ఎన్నెత్తెచ్చారో ఈ నిరుపేద జీవితానికి. కాని, నిరుపేద ఎల్లా అవుతుంది? గోపాలకృష్ణ గోఖలే ఉపన్యాసం సంలూ అతని పాజిత్వానికి ముగ్ధుడైన నిసిషం, కోడి రామమూర్తి ఉపన్యాసం అనుకరిస్తూ అతని ఒళ్ళో కూర్చుని పిలుగును ఛాతీపై ఎత్తుకొన్న శొండే ఎళ్ళో కూర్చొన్నానని గర్వించిన నిమిషం, వీరేశలింగం పంతులుగారు నాన్న గారితో తమ కష్టాలు చెప్పుకుంటూ ఉండగా విని జాలిపడిన నిమిషం, కాశ్మీర శాలువ గప్పుకొని, వెన్నెల రాత్రిని ఆరుబయట నాన్నగారితో కబుర్లు చెప్పుతూ వున్న గురుజాడ అప్పారావుగారి ఎదుట గిరీశం ''మూన్‌లైట్ డ్రైవ్'' అన్న మాటలు వల్లించిన నిమిషం—ఎన్నని! అమూల్యమైన అనుభవాలు.

''అమరావతిని బొమ్మలు ఎత్తవద్దాలయము స్థాపించునాడు'' అన్న ఏడ్యం అనతిరించిన మహాసభలో—1914 అనుకుంటాను—ఆంధ్రత్వం నాట్యమాడింది కన్నులారా చూస్తూ గర్వించాను. హేమా హేమాలైన సర్. బి. ఎన్. శర్మ, మోతర్లు రామచంద్ర రావు వీరి పంక్తిని భోజనంచేస్తూ పెద్దవాళ్ళు పర్యాయించుకుంటున్న రాజకీయ విషయాలను అవగాహన చేసుకున్నాను. 'వందే మాతరం' ఆందోళనను గమనిస్తూ దేశ భక్తితో నా మనదాను. దక్షిణాఫ్రికాలో గాంధి చేస్తున్న మానవ సేవను గురించి నడివి పార్థివాను. గాంధి, అనీ బెసెంట్లు, మద్రాస్‌లో మొదట సమావేశం ఎక్కడ్రిరియా పబ్లిక్ హాలులో—అప్పుడు నేనున్నా నక్కడ.

రవీంద్రనాథ్ టాగూర్ ముద్రాసులో మొదటి సర్వాయం ఉపన్యసించి నప్పుడు ఆతని చక్కగా నిలవున్న వలంటీర్ నేనే. ''మేనేజింగ్ ది ప్రాపర్టీస్'' చదువుతూ ఆయన సింహగర్జనతో గొంతు సవరించుకున్నది ఇప్పటికీ ప్రతిధ్వనిస్తూ ఉంటుంది మహాదేవిని.

జీవితాన్ని అర్థం చేసుకొనే నిమిషంలో అనీ బ్రెసెంట్ పెట్టిన జ్ఞాపకాలు ఇప్పటికీ ఎంతో బలాన్నిస్తుంది. అప్పుడు ఇంగ్లీషులోనే వ్రాసిన ''వెన్నెలలో దేవాలయం'', ''సీటీ ఆఫ్ ఎ పాయం సమయం,'' ''నా ఊరి చెరువు,'' ''సర్వకాలిక జీవిత ధృశ్యాలు,'' అమె నన్ను ఆశీర్వదించిన అనుభవం ఎంత విలువైనది!

మొట్టమొదటి సారి జేమ్స్ కజిన్స్‌ను కలుసుకొన్నప్పుడు ఎన్నెళ్ళనుంచో ఎరిగిన, ఆప్త బంధువును కలుసుకొన్నట్లు అనిపించింది గాని, కాలేజీ ప్రిన్సిపల్ ఎదుట హాజరైనట్టు తోలేదు. ఇన్నేళ్ల పరిచయం తోనూ జీవితంలో ఎన్నో వన్నెలు తెలుసుకొనిగానను ఆయన సుసంగత్యం ఎల్ల. ఆయన భార్య వీర వనిత. ఆయన గురుతుల్యుడు.

జేమ్స్ కజిన్స్ వల్లనే దువ్వూరి రామిరెడ్డి గారి రచనలతో పరిచయం కలుగుతుంది కజిన్స్ వల్లనే మా అదివి బాసిరాజు బావను గురించి తెలుసుకుంటా. ఆ తరువాతనే తెనుగు కవులతో పరిచయము.

ఆ మరునాడు వారివద్దకు వచ్చిన జనసమంచి కేవ్వ దిశర్మగారికి ఈ కొత్త కావ్యాన్ని పరిచయించినారు సాయంత్రాయన శర్మగారు అత్యధికరసా శ్వాస్తి, భావ సందేశము మెచ్చుకుంటూ.

వేంకట సాయంత్రాయన శర్మగారితో పరిచయం స్నేహ కొన్ని నాళ్ళకే నిడుగు రాజమూర్తి పంతులు గారితో పరిచయమయినూ. ఎన్నాకిపుడేతో వారి కలుసుకొన్నప్పుడు రెండు మాటలు మాట్లాడేవారే కదే —''ఈ ఒబ్బాయిది ఎక్కడ గోదావరి వల్లా'' అన్నారు. నేను చిరునవ్వు నవ్వుతుండగా ''కాలు! 'బాడి మ్యాడన్' అంటాడేమో! ఏమాల స్వచ్ఛమైన తెనుగు గోదావరి మాట'' అన్నారు. అదే వారిబల్లిగానే మాటాడు, నేటికీ, నేటికీ, మాట మాటకీ, సిరణలో వినిపిస్తూ ఉన్నది కజ్జ రిత్నాపరిమ.

* * * *

అనేకంగను నేను మొదట దర్శించినప్పుడు ఆయన ఇంకా రాజకీయ విషయాల చింతలోనే నిమగ్నుడై ఉండేవారు. అప్పుడు కూడ స్నేహ ప్రియుత్వంలోనిదగాను, ఆదరణ సంపాదకత కలిగేవారు. కాని, మాలో ఏముందో, ఒక సాయంత్రం ఆదివిషయాలు మాట్లాడినాతో శ్రేష్ఠ విదియం పెట్టారంటే, ఇంకా కొనసాగించే శక్తి కలిగి వుండేవారు. ''ఎన్నారు పిల్లాడు బలుకుతున్నట్టు నేను ఆయనను ఒక పేరుతో పిలుస్తే నేను. ''ఇప్పుడు మీవంటివారంతా భారత స్వాతంత్ర్యానికి పాటుపడుతున్నారు. ఎప్పటికైనా భారత స్వాతంత్ర్యమే లభిస్తే ఆ తరువాత మనం దేనికోసం పాటుపడతాం'' అని అడిగాను.

ఆయన నవ్వారు: ''మంచి ప్రశ్న వేశావు. కాని, ఈ స్వాతంత్ర్యం ఒక సాధనము మాత్రమే మనకు కావలసినది ఇంతకంటే ఇంకా గొప్పది. ప్రపంచమంతా చెప్పిన చూపించవలసిన బాధ్యత మన దేశానిది. స్వతంత్రులమైతేనే ఆ పని చేయగలము మనము. స్వాతంత్ర్యం వచ్చాకనే మన అసలు పని ప్రారంభమవుతుంది!'' అన్నారు ఆయన 1918 లో.

1950 లో కాబోలు, ఆయనని తొలి దర్శించినప్పుడు ఎంతో మారిపోయారు. నాటి రాజకీయాలేవీ ఈనాడు ఇహపోయాగిలా కనుపించారు. బంగారపు దేహాన్నాయ, కళ్ళల్లో ఆనిర్వచనీయమైన ఎంత శోభ. మొదటి సమావేశంలో ఎంతో కనపడుతూ ఎగ్జాల్టెడ్‌గా ఆయన ఏమిటి ఈనారు శిలాప్రతిమలా నిలువుండిపోయారు. దర్శనానికి నియమించిన రెండు నిమిషాలూ గడిచిపోయాయి. ప్రక్కన నిలువున్న శ్రీవాకుడు భుజము తట్టి కదలమనే వరకు అల్లాగే చూస్తూ ఉండిపోయాను. అదే ఆఖరుసారి వారిని చూడడము....ఈనాడు ఆధ్యాత్మికవిషయాలద్వారా ఇహక భాగ్యశాలినీ సంపాదించ కోరేవారు ఎందరికో తెలుసో అరవిందుని సందేశము.

నాకు ఇరవై ఏళ్ళు వచ్చేసరికి నా దృష్టిలో జీవితంలో అతి ముఖ్యంగా కనపడినవి సౌందర్యానుభూతి, స్నేహమాధుర్య, మన చుట్టూ ఎల్లతో సౌందర్యం ఉంది. మన నిరాదరాలలో, మనం కలుసుకొనే వ్యక్తులలో, ఈ సౌందర్యాన్ని అవగాహన చేసుకుని, నిమిష నిమిషమూ మన జీవితాన్ని ఎంతో విలువకలదిగా చేసుకోవచ్చు మనము. జీవితంలో ఎంతో అందం ఉంది. ఎంతో మాధుర్యం ఉంది. ఇది అనుభవించడమే మన పని.

ఇక స్నేహం సంపద. స్నేహం మొక్క అపూర్వమైన అనుభవము. ఎంత గొప్ప సంపద స్నేహం సంపద! అప్పుడు నేనున్న పరిచారలనుబట్టి దేశదేశాలవారితోను పరిచయం కావడానికి నాకు ఇష్టకాశం కలిగింది. గ్రీస్ యువకుడు దిమిత్రి ఆయనూ నేనూ కలసి సముద్ర తీరాన ఆడుకొన్నాము, సింహళ ద్వీపంనుంచి వచ్చిన అమ్మాయికి మన దేవాలయాల శిల్పసంపద చూపించాను. ప్రిటిష్ రాజ కుటుంబంతో సంబంధంగల ఒకరికి నేనున్న పాఠశాలలో ఉన్నతశ్రేణులకల కొందరు యువకులు చేస్తున్న విద్యా బోధ గురించి చెప్పాను. ఇలాగే ఎందరితోనో పరిచయం కలిగింది. ఇప్పటి స్నేహితులెల్లా పోయేవారు ప్రతి వారూ. వారు వేరు, నేను వేరు అనే అభిప్రాయం కలిగేది కాదు ఒక్క క్షణమైనా. ఆ స్నేహమంటే ఇప్పటికీ నా జీవితంలో నాకు నమ్మకంగా ఉంది. ''స్నిస్టిలో తీయనిది స్నేహమేనోయ'' అన్న ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి మాటలు ముమ్మాటికీ సత్యమనుస్తూన్నాయి నా జీవితంలో.

ఆ తరువాత నేను ఆంధ్రదేశానికి వచ్చి ఆయన తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఎవరెవరి ప్రేమ్ యేసు రక్తము నేను కరుణా దారమగు బయలు మందు తన నీతి కను మంతునిగా తీర్చబడుచున్నవారు ఆలాగు చేసెను.

యేసుక్రీస్తు జీవిత చరిత్ర చదువుకొనుటకు ఇష్టపడుచున్నావా ? ఆలాగైన ఈ క్రింది అడ్రసుకు వ్రాయుము.

జీవిత ప్రకాశ్ పాఠశాల
రామాయపట్నం, నెల్లూరు జిల్లా.



హైదరాబాద్‌లోని ఏరంమంజిల్ ఆసుపత్రికి పద్రాబులోని వాహిని స్టుడియోస్ తరపున శ్రీ బి. యన్. రెడ్డిగారు బహూకరించిన సినిమా ప్రొజెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు అక్టోబర్ 28 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు

"నా స్మృతి పథంలో..."

శ్రీ
ఆచంట జానకిరామ్

శ్రీ ఆచంట జానకిరామ్‌గారు ఆంధ్ర జాతి సర్వతోముఖ వికాసానికి అర్ధ శతాబ్ది క్రితమే మహోద్యమం ప్రారంభించిన అతిరథులలో ఒకరైన డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారి జ్యేష్ఠపుత్రుడు. కళా హృదయం, స్నేహశీలం ఈయన అభిమానవిషయాలు. చిన్ననాడే ఆంగ్లంలో కవిత లల్లి అసిబిసెంట్ ఆశీస్సు లందుకున్న భావుకుడు. జీవితపు లోతులను రథంలో జిగితో, బిగితో చిత్రించిన రచయిత. నవ కవుల కళా వైభవాన్ని పాఠకులకు ద్రాక్షా పాఠంగా అందజేసిన విమర్శకుడు.

ఈయనను జీవిత పరిస్థితి, సన్నివేశాలు, పరిసరాలు దేశ దేశాల పెద్దలతో సన్నిహితుని చేశాయి. వారి పరిచయ ప్రభావంతో ఈయన జీవితాంగణంలో జాలువారిన స్మృతి ముక్తా ఫలాలను ఈ వారంనుంచి క్రమంగా పాఠకులకు అందజేస్తున్నాము.—ఎడిటర్.

ఎన్ని జ్ఞాపకాలో! వద్దు అనుకున్నా ముసురుకొనివస్తాయి జ్ఞాపకాలు. ఎప్పటి ఏళ్ళో ఏళ్ళు జీవితపు విషయాలు తెస్తే ''నేను ముందు'' ''నేను ముందు'' అనుకుంటూ వస్తాయి.

అన్నిటికంటే ముందు మా అమ్మను గురించిన జ్ఞాపకం. ఎప్పటి మాటలు మాకు నాలుగో ఏట అనుకుంటాను. నాన్నలో ఉండాలని పాడుగు కోటు తొడుక్కుని బడాయిగా ఇటూ అటూ ఎచారుచేస్తుండగా నాన్న, అమ్మ నన్ను చూచి నవ్వుకొన్న జ్ఞాపకం, పార్థసారథి కోవిలో ప్రతిభ ఉట్టిపడం చూచిన జ్ఞాపకం—అప్పుడే కొత్తగా అవతరించిన పార్టీ నాయకుల్లో నీనుమీద నిగనిగలాడే ఎర్రని పూలతో విరగపూసిన దానిమ్మచెట్టు అబ్బ! ఎంత అందంగా ఉంది! ఇవన్నీ ఎప్పటి కబుర్లు! ఏదో ఆటలో చిన్న గాయం తగిలి రక్తం వస్తే ఎంత భయపడిపోయింది అమ్మ...నా కోసం ఎంత తాపత్రయ పడింది. అదే ఆమెను గురించిన ఆఖరి జ్ఞాపకం...తర్వాత, ఆమె మనకు దర్శనంకుండా పోయింది.

అమ్మ తర్వాత, ఈ జీవితంలో ఎంత రెండవ ప్రవేశించారా!

కవులు, రాజులు, కాంతామణులు, యుద్ధ వీరులు, రాజ్యాంగ, నీతులు, ప్రేమలను కూడ బలియిచ్చే నేటి గాంధ్రు ఎందరో వచ్చి వెళ్ళారు ఈ జీవితంలోకి. ఒక్కొక్కరూ క్షణకాలమో - కొన్ని వత్సరాలో ఈ జీవిత ప్రాంగణంలో మసలి, చక్కా వెళ్ళారు. ఎంత ఎన్నెత్తెచ్చారో ఈ నిరుపేద జీవితానికి. కాని, నిరుపేద ఎల్లా అవుతుంది? గోపాలకృష్ణ గోఖలే ఉపన్యాసం సంలూ అతని పాజిత్వానికి ముగ్ధుడైన నిసిషం, కోడి రామమూర్తి ఉపన్యాసం అనుకరిస్తూ అతని ఒళ్ళో కూర్చుని పిలుగును ఛాతీపై ఎత్తుకొన్న శొండే ఎళ్ళో కూర్చొన్నానని గర్వించిన నిమిషం, వీరేశలింగం పంతులుగారు నాన్న గారితో తమ కష్టాలు చెప్పుకుంటూ ఉండగా విని జాలిపడిన నిమిషం, కాశ్మీర శాలువ గప్పుకొని, వెన్నెల రాత్రిని ఆరుబయట నాన్నగారితో కబుర్లు చెప్పుతూ వున్న గురుజాడ అప్పారావుగారి ఎదుట గిరీశం ''మూన్‌లైట్ డ్రైవ్'' అన్న మాటలు వల్లించిన నిమిషం—ఎన్నని! అమూల్యమైన అనుభవాలు.

''అమరావతిని బొమ్మలు ఎత్తవద్దాలయము స్థాపించునాడు'' అన్న ఏడ్యం అన